


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 18 | నవంబర్ | 2025 | పేజీలు: 08


"నిధుల వరదొచ్చింది. మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 171.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.



# "మిర్యాల" ప్రగతికి నిధుల వరద



**రూ.171.5 కోట్లతో పట్టణ ప్రగతి**

**రూ.74 కోట్లతో 4 లైన్ల దారి**

**రూ.250 కోట్లతో హ్యాం రోడ్లు**

**సమగ్రాభివృద్ధి లక్ష్యం**

**రైతుల ఖాతాల్లో 72 గంటల్లో నిధుల జమ**

**మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ ప్రగతికి నిధుల వరదొచ్చింది. మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ ..మిగతా 2లో



## అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**ప్రజావాణికి 24 ఫిర్యాదులు**

**అదనపు కలెక్టర్లు బిఎస్ లత, బి.రాజాగౌడ్**



**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ లు మరియు ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

## కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్‌లు తప్పనిసరి



**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో నిర్ధారించిన వరి కొనుగోలు కేంద్రాలను అన్నింటిని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పానగల్ మండలంలో కోతలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ఐకెపి, సహకార సంఘం వారు ..మిగతా 2లో


## కొంపల్లి ఫ్లైఓవర్ పనుల ఆలస్యం

**ప్రజల చేతుల్లో దెబ్బలు తప్పవు'**

**ఎంపీ ఈటల**



అక్షిత న్యూస్ / గాజులరామారం : కొంపల్లిలో మళ్లీ మళ్లీ పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలు మూడేళ్లుగా సాగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం ఇంకా పూర్తి కాక ప్రజలు పడుతున్న నరకయాతన చివరకు ఆగ్రహంతో ఎంపీ ఈటల రాజేందర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కొంపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చాలా ఆలస్యమవుతున్న నేపథ్యంలో మల్కాజ్గిరి ..మిగతా 2లో



## నేత్ర పర్వం శ్రీ వేంకటేశ్వరుడి కళ్యాణం

**గోవింద నామస్మరణతో మార్మోగిన కళ్యాణ వేదిక**

**హాజరైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం**

**అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి కళ్యాణం**

**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలోని సుంకిశాల వెంకటేశ్వర కళ్యాణమండపం అంతా గోవింద నామస్మరణతో మోగింది మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో శోభిల్లింది. శ్రీవారి వార్షిక 28వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా అలివేలు మంగ సమేత వెంకటేశ్వరుడు కళ్యాణం సుంకిశాలలో యాదగిరిగుట్ట మాజీ ప్రధానాచార్యులు కారంపూడి నరసింహచార్యులు వారిచే, శ్రీనివాసరావు వాయిద్య కళాబృందం నల్లగొండ వారిచే అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి పైల్ల అచ్చిరెడ్డి దంపతులు స్వామివారికి ..మిగతా 2లో

## నేత్ర పర్వం శ్రీ వేంకటేశ్వరుడి కళ్యాణం



**మొదటి పేజీ తరువాయి...**

పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భువనగిరి ఎమ్మెల్యే కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై కట్న కానుకలు, వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా సంజీవరెడ్డి మనోరం అదంపతులు కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి త్వరగా పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 24 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్‌లు తప్పనిసరి

**మొదటి పేజీ తరువాయి...**

సమన్వయం చేసుకొని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో వరి కోగోలు వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యం, రైతు వివరాలను వెంటనే ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేసి రైతుకు సత్వరమే డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి, ఆన్లైన్ లో చేసిన డేటా ఎంట్రీ కి పొంతన లేదని, డేటా ఎంట్రీ అంత ఆలస్యం ఎందుకు అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నుండి వడ్లు తూకం చేసుకొని మిల్లుకు పంపిన వెంటనే రైతుకు డబ్బులు పడే విధంగా వెంట పడాలని ఇదే ప్రధాన బాధ్యత అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 291 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 13,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, అందులో 10,682 మెట్రిక్ టన్నులు మిల్లులకు తరలించి 6000 మెట్రిక్ టన్నులకు మాత్రమే ఆన్లైన్ ఎంట్రీ చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 876 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు డబ్బులు పడే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో నిబంధనల ప్రకారమే కొనుగోలు చేయాలని, ప్యాడి క్లీనర్లు తప్పనిసరి గా వాడే విధంగా చూడాలన్నారు. నాణ్యమైన వడ్లు ఇస్తే మిల్లర్లు ఒక్క గ్రాము కూడా తరుగు తీయకుండా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. వడ్లు తరలించే అన్ని వాహనాలకు జియో ట్యాగింగ్ చేయాలని, సేకరించిన వడ్లు ఉంటే కేటాయించిన మిల్లులో ఉండాలి లేదంటే గోదాములో ఉండాలి తప్ప పక్కదారి పట్టడానికి వీలు లేదన్నారు. మిల్లర్ల నుండి బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని, బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లర్లు ప్రైవేట్ మిల్లింగ్ సైతం చేసుకోడానికి వీలు లేదన్నారు. బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లులను వెంటనే సీజ్ చేయాల్సిందిగా సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. వరి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అలసత్వం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. జగన్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, కోఆపరేటివ్ అధికారి ఇందిరా, ట్రాన్స్పోర్ట్ అధికారి మానస, మార్కెటింగ్ అధికారీ స్వరణ్ సింగ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది.తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## "మిర్యాల" ప్రగతికి
# నిధుల వరద



**మొదటి పేజీ తరువాయి...**

ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 171.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. శెట్టిపాలెం నుండి అవంతీపురం వరకు 74 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నాలుగు లైన్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 15 కోట్ల రూపాయల టి ఎఫ్ యుఐడిసి నిధులతో చేపట్టిన రోడ్డు , 16 కోట్ల రూపాయల టిఎఫ్ యుఐడి సి నిధులతో చేపట్టిన సిసి రోడ్డు, మురికి కాలువలను ప్రారంభించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో41 కోట్ల రూపాయల బీటీ, సీసీ రోడ్డు పనులను,15 కోట్ల వ్యయంతో మిర్యాలగూడ నుండి తడకమళ్ళ వరకు ఉన్న డబుల్ రోడ్డు ను 6 లైన్లుగా మార్చే పనులకు, మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లైఓవర్ ఏరియా, మున్సిపాలిటీ ఏరియా, మున్సిపాలిటీ ఆఫీసు ఏరియా సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. 5 కోట్ల రూపాయల వ్యయంతో కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాలలో నిర్మించిన అదనపు భవనాన్ని , అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2.25 కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు భవనాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగునీరు అందించే ఆయకట్టు లో ఎక్కడా సమస్యలు లేకుండా నీరిస్తామని, అలాగే మొదలుపెట్టిన అన్ని ఎత్తిపోతల పథకాలను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని, మిర్యాలగూడ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు .రాష్ట్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి తామందరము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యాన్ని ఇస్తున్నామని, గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని,తాము అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి కూడా రేషన్ కార్డులు ఇస్తామని, ధాన్యం సేకరణలో భాగంగా ప్రతి గింజను కొంటామని, ప్రతి వరి రైతుకు న్యాయం చేస్తామన్నారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో 72 గంటల్లో నిధులు జమ చేస్తున్నామని, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, సమాజంలో అన్ని వర్గాల మేలు కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశామని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు దృఢ సంకల్పంతో ఉన్నామని, సామాజిక న్యాయం సంకల్పంతో ముందుకెళ్తున్నామని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మెయిన్ కెనాల్ లైనింగ్ కి 57 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అంతేకాక నియోజకవర్గంలోని దుబ్బ తండ, శాంతినగర్, రావులపెంట చెక్ డాంల నిర్మాణానికి 24 కోట్ల రూపాయలను, ఫీడర్ చానళ్ల నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న 5 లిఫ్ట్ ఇరిగేషన్లను త్వరలోనే పూర్తి చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 250 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని, నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 450 కోట్లు, దేవరకొండ నియోజకవర్గానికి 350 కోట్లతో హ్యాం రోడ్లకు టెండర్లు పిలవనున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల కోట్ల రూపాయలతో తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఆర్ అండ్ బి రహదారులు చేపడుతున్నామని తెలిపారు. రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హైదరాబాద్– విజయవాడ రహదారని 10,500 కోట్లతో చేపట్టనున్నామని, హైదరాబాద్– చిట్యాల రోడ్డు 7600 కోట్లతో చేపట్టనున్నామన్నారు. నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 250 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నీటిపారుదల కింద చేపట్టిన పనులన్ని పురోగతిలో ఉన్నాయని ,నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి తదితరులు మంత్రుల వెంట ఉన్నారు. కాగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెలిప్యాడ్ వద్ద మంత్రులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాలలో అదనపు ఎస్పి రమేష్ డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు శ్రీనివాస్ ఆసుపత్రిలో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు కోసం 25 లక్షల రూపాయల చెక్కును మంత్రులకు అందజేశారు.

# కొంపల్లి ఫ్లైఓవర్ పనుల ఆలస్యం

**మొదటి పేజీ తరువాయి...**

ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం ఉదయం నిర్మాణ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రాజెక్ట్ పురోగతి అసలు సరిగా లేకపోవడం, పనుల నాణ్యత పట్ల ఏ మాత్రం శ్రద్ధ చూపకపోవడం, పైగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంట్రాక్టర్లకు, సంబంధిత అధికారులకు కఠినంగా హెచ్చరించిన ఎంపీ.

**మూడు సంవత్సరాలు పూర్తయినా ఫ్లైఓవర్ పూర్తి కాలేదు-ప్రజలు చస్తున్నారు, మీకు లెక్కలేదా ?**

2022 ఏప్రిల్‌లో ప్రారంభమైన కొంపల్లి ఫ్లైఓవర్ పనులు ఇప్పటికీ పూర్తి కావడం లేదు. మూడు సంవత్సరాలు పూర్తయ్యే లోపు నిర్మాణం పూర్తి కావాల్సి ఉన్నా, పనులు మధ్యలోనే నిలిచిపోయి ఉన్నాయి. ఈ ఆలస్యం కారణంగా ఇప్పటివరకు పదుల సంఖ్యలో ప్రాణనష్టాలు సంభవించాయని, వందలాది మంది గాయపడ్డారని ఈటల తన బాధను వ్యక్తం చేశారు.ఇలానే కొనసాగితే ప్రజల చేతుల్లో దెబ్బలు



తప్పవు , పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లు, పర్యవేక్షణ చేయని అధికారులు ఇద్దరూ కూడ ప్రజలకు నష్టం చేస్తున్నారని ఈటల మండిపడ్డారు.

మీకు ఏం సమస్య ? ఎందుకు ముందుకు సాగడం లేదు ? అని కాంట్రాక్టర్‌ను నేరుగా ప్రశ్నించారు.

**చేతకాని వారు టెండర్లు ఎందుకు వేయాలి ?**

సంవత్సరం నుంచి కాంట్రాక్ట్ ఎందుకు రద్దు కాలేదు ? అని అధికారులను తప్పుపట్టారు. కాంట్రాక్టర్ స్పందించకపోతే దెబ్బలు తప్పవు. ఇలాంటి వాళ్లను జైలుకి పంపించాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఫ్లైఓవర్ పనుల కారణంగా అడ్డంగా మారిన రోడ్లపై గుంతలు పూడ్చకపోవడంపై కూడా దుమ్మెత్తిపోశారు. రోడ్లు గుంతలతో నిండిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి%ౌ% అధికారులు చూస్తున్నారా ? అని ప్రశ్నించారు. దుమ్ము సమస్య వల్ల షాపుల్లో రెండు ఇంచులంత ధూళి పేరుకుపోతుందని వ్యాపారులు చెప్పగా, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఫ్లైఓవర్ కింద పార్కింగ్ కోసం ఆటో డ్రైవర్ల వినతి**

గతంలో ఈ రోడ్డుపై ఆటోలు, లారీలు, ట్రాలీల పార్కింగ్ ఉండేది. ఫ్లైఓవర్ నిర్మాణంతో ఆ ఉపాధి అవకాశాలు కోల్పోయామని డ్రైవర్లు ఎంపీ ఈటలను కలిశారు. వారికి ఆశ్వాసన ఇస్తూ, అధికారులతో మాట్లాడి ఎలాంటి ఇబ్బంది లేకుండా సరైన నిర్ణయం తీసుకుంటాం అని భరోసా ఇచ్చారు.

People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## పొగమంచు కారణంగా రాత్రి, తెల్లవారుజామున

# ప్రయాణాలు చేయకండి

### వరంగల్ సిపి



**వరంగల్,అక్షిత బ్యూరో:** వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన చేస్తూ. రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని వరంగల్ సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీపీ సూచింస్తూ. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు.

అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రధాన లక్ష్యమని సీపీ వెల్లడించారు.

## ప్రజల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వద్దు బండ్లగూడ కమిషనర్ శరత్ చంద్ర

### పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** మన పరిసరాలను మనము పరిశుద్ధంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి శర చంద్ర అన్నారు.సోమవారం బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో 11 డివిజన్ లోని దర్గా ఖాలీజ్ ఖాన్, 17వ డివిజన్ లో వేంకటేశ్వర కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను కమీషనర్ పరిశీలించారు. శానిటేషన్ సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.... బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్య సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. ఎక్కడ పరిశుభ్రత కనిపించిన ఆయా ఏరియాలకు సంబంధించిన జవాన్లు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోకుంటే



అంటు రోగాల బారిన పడకుండా కాపాడుకునే అవకాశం ఉందన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత జవాన్ తన పరిధిలోని సిబ్బందితో సకాలంలో ఆయా ప్రాంతాలను పరిశుభ్రపరచాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే రూపేక్షించేది లేదన్నారు. ఒక కమిషనర్ హెూదాలో ఉండి కూడా తెల్లవారుజామున కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నానంటే ప్రజల బాగోగులు కోరే అని ఆయన అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్/ఐ జి. వెంకట్ రెడ్డి, శానిటరి జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహా సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదులు, ఇంచార్జి మంత్రి నుండి వచ్చే దరఖాస్తులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 31



ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణిలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సైతం పాల్గొని పరిశీలించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో వరంగల్ క్రీడాకారుల ప్రతిభ



**వరంగల్, అక్షిత బ్యూరో:** మట్టిలో మాణిక్యాలు వరంగల్ క్రీడాకారులు ఇటీవల రంగారెడ్డి జిల్లా మేడ్చల్ లో 14, 15,16 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ సీనియర్ పోటీలలో వద్దన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామ క్రీడాకారిణులు సూరా అను కావ్యాంజలి, దాడి వైష్ణవి, తుమ్మ చందన,కీర్తి హారికలు ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా జట్టు తరపున పాల్గొని మంచి క్రీడా ప్రతిభను ప్రదర్శించి వరంగల్ జట్టు ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్స్ సాధించారని వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి వాలీబాల్ కోచ్ జలగం రఘువీర్, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బొల్లెపల్లి వీరస్వామి తెలిపారు. తమ క్రీడా ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీలలో వరంగల్ జట్టును ముందంజలో ఉంచిన క్రీడాకారిణులను రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాస వేణు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాఠశాల పూర్వ విద్యార్థులు అభినందించారు.

## సౌదీ బస్సుప్రమాదం సత్యంత బాధాకరం

## గుర్రం పల్లి అశోక్ యాదవ్



**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** దేశంలోని వివిధ రాష్ట్రాలల్లో వరుసగా సంభవిస్తున్న బస్సు ప్రమాదాలు అమాయకులైన ప్రయాణికుల పాలిట శాపంగా మరాయని సీనియర్ రాజకీయ పార్టీ నాయకులు గుర్రంపల్లి అశోక్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. గతకొన్ని రోజులుగా క్రమం తప్పకుండ జరిగితున్న రోడ్డు ప్రమాదాలు సంభావిస్తున్నాయని అన్నారు. కుటుంబసభ్యులకు చివరిసారిగా చూసుకోలేని విదంగా మాంసం ముద్దలుగా మరి కన్నవారికి కన్నీటి శోకన్ని మిగులుతుంది. కర్నూల్ రోడ్డు ప్రమాదంలో సుమారు 19మంది ప్రయాణికులు మంటల్లో మాడి మాసయ్యారని తన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భయానక దుర్ఘటన మరవకముందే సౌదీలో బస్సు ఆయిల్ ట్యాంకర్ ను ఢీకొన్న ఘటనల్లో హైదరాబాద్కు చెందిన 16 మంది ప్రయాణికులు అగ్నికి ఆహుతి మరణించడం బాధాకరమన్నారు. అధికారులు వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాల విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆదుకోవాలని ఆయన కోరారు. ఇష్టానుసారంగా బస్సులు నడిపే ప్రమాదాల కారణమవుతున్న డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## రసాయన శాస్త్రంలో నీరజ వడగంకు పీహెచ్‌డీ



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని నీరజ వడగం డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'లిక్విడ్ క్రోమాటోగ్రఫీని ఉపయోగించి ఫార్మాస్యూటికల్ డోసేజ్ ఫారమ్ లలో చిరల్ మలినాలను వేరు చేయడం,పరిమాణాత్మక అంచనా వేయడం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ బాబు హరిదాస్యం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ నీరజ పరిశోధన ఔషధ విశ్లేషణాత్మక శాస్త్రానికి విలువైన సహకారాన్ని అందిస్తోంది. ఆమె కీలక ఔషధాలలో చిరల్ మలినాల యొక్క స్టీరియో-సెలెక్టివ్ విభజన, పరిమాణీకరణ కోసం బలమైన, స్థిరత్వాన్ని సూచించే క్రోమాటోగ్రఫీ పద్ధతులను అభివృద్ధి చేశారు. ఇది ఔషధ సూత్రీకరణలలో మెరుగైన నాణ్యత,భద్రతను నిర్ధారిస్తుంది. డాక్టర్ నీరజ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా,రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం,పలు విభాగాల అధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి రోజు సహస్ర దీపారాధన

**కార్తీక దీపోత్సవం విజయవంతం చేయాలి**

**ఆర్యవైశ్య నాయకులు**





**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ వాసవి మాత ఆలయంలో నిర్వహిస్తున్న కార్తీక దీపోత్సవం విజయవంతం చేయాలని నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ అన్నారు. సోమవారం గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ప్రతి రోజు సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా మంగళవారం రోజున సాయంత్రం కార్తీక దీపోత్సవం నిర్వహించడం జరుగుతుందని శ్రీ తులసి దాత్రి నారాయణ కళ్యాణం వాసవి మాతకు ప్రత్యేక పూజలు అనంతరం 18,116 దీపాలు వెలిగించే కార్యక్రమం లో అందరూ పాల్గొని అమ్మవారి కృప కటాక్షాలకు పాత్రలు కావాలని,కోరుతూ ఈ కార్యక్రమానికి వస్తు రూపేణ, ధన, రూపేనా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పురోహితులు శంకర్ పంతులు, వాసు పంతులు, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, కాశీనాథ్, కైలాస ప్రశాంత్, గంగిశెట్టి ఉమేష్, సిరిపురం సత్యనారాయణ, గందే సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదుల స్వీకరణ

**పోలీస్ కమీషనర్ తో ఫోన్-ఇన్ కార్యక్రమం**

**వారంలో ఒకరోజు నిర్వహించడం జరుగుతుంది**

**సిద్దిపేట సి పి విజయ్ కుమార్**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి:** ప్రజలు తమ పరిసరాలలో గమనించిన నేర కార్యకలాపాలు, మరియు ప్రజా సమస్యలు వంటి ముఖ్యమైన అంశాల గురించి నేరుగా కమిషనర్ తో మాట్లాడవచ్చు. ఈ కార్యక్రమం ప్రతి శనివారం ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు చరవాణి నెంబర్ 8712667100, 8712667306, 8712667371 కు ఫోన్ చేసి వివరించవచ్చునని సిద్దిపేట సి పి విజయకుమార్ తెలిపారు

ప్రజలు, పోలీసుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ వేదిక ఉపయోగపడుతుంది. పౌరులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ దృష్టికి తీసుకురావాలని కోరడమైనది. అందిన ప్రతి ఫిర్యాదును గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతుంది.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నేర రహిత సమాజం కోసం పౌరులందరూ సహకరించాలని కోరారు.

## మునిపంపుల- పల్లివాడ గ్రామాలకు గ్రామ పాలనాధికారి (జిపిఓ)ను కేటాయించాలి

**జిపిఓ లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** మునిపంపుల,పల్లివాడ గ్రామాలకు గ్రామ పాలనాధికారి (జిపిఓ )ను కేటాయించి ప్రజల సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి నగేష్ ప్రభుత్వ యంత్రాంగన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు నెలకొంటున్న సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు క్షేత్రస్థాయిలో పరిపాలన అందించేందుకు ఇటీవల ప్రభుత్వం నియమించిన గ్రామ పాలనాధికారులు(జిపివో) అనుమండలంలో అన్ని గ్రామాలకు కేటాయించి ఈ రెండు గ్రామాలకు కేటాయించకపోవడంతో వివిధ ధ్రువీకరణ పత్రాలు,రెవిన్యూ సమస్యలు పరిశీలన చేసేవారు లేక ప్రజల స్థానిక తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మండలంలో అన్ని గ్రామాలకు జిపిఓలను కేటాయించి ఈ గ్రామాలకు కేటాయించకపోవడం సరికాదని వెంటనే ప్రభుత్వం స్పందించి మునిపంపుల-పల్లివాడ గ్రామాలకు గ్రామ పరిపాలన అధికారులను కేటాయించి ప్రజల సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు. లేనిపక్షంలో గ్రామాల ప్రజలతోటి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్,గ్రామ శాఖ నాయకత్వం మేడి ముకుంద, బూడిద మధు, తుర్కపల్లి నరేష్, బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతరను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**




**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** ఖమ్మంలో డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం కోసం నవంబర్ 15న బాసరలో ప్రారంభమై, తుంగతుర్తి లో 23వ తేదీన ప్రారంభమై నాగారం, తుంగతుర్తి,మద్దిరాల,నూతనకల్ మండలాలలో జరుగు జాతరను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులను కోరారు. సోమవారం మల్లీశ్వరి థియేటర్లో నియోజకవర్గ ఇన్చార్జి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడాతూ..భారత గడ్డపై వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ. 100 వసంతాలు పూర్తి చేసుకుని దేశ స్వాతంత్రంలో ప్రాణ త్యాగాలు చేసి, అనేక ప్రజా సంఘాలను దేశవ్యాప్తంగా నిర్మించి వారి హక్కుల కోసం ముందుండి పోరాడి సాధించుకున్న చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ.నిరంకుశ నిజాం సర్కారును తరిమి కొట్టి,తెలంగాణ కోసం నాలుగు వేల మంది అమరులై,10 లక్షల ఎకరాల భూమిని పంచి, 3000 గ్రామ స్వరాజ్యాలు సాధించిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. రాజాభరణాల రద్దు, భూసంస్కరణ చట్టాలు, 18 సంవత్సరాల ఓటు హక్కు, అందరికీ విద్య,వైద్యం కోసం పోరాటాలు చేసి సాధించుకొని, కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిందన్నారు. ఈ జాతలో జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ,ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్ రానున్నారు. వారికి ఘనమైన స్వాగతం పలికి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో తిరుమలగిరి,నూతనకల్, తుంగతుర్తి,మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్, పాల్వాయి పున్నయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రాజారామ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, కే రామస్వామి,తిపిరాల శ్రీకాంత్,ఎం డి ఏక్ బాల్ ,యానాల వెంకట్, పురుషోత్తం,నాగుల గాని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు జర్నలిస్టులకు ఇండ్లు వెంటనే అందించాలి

**స్థానిక లబ్ధిదారులకు న్యాయం చేయాలి**

**ఇతర ప్రాంతాల వారికి కేటాయిస్తే ఇబ్బందులు తలెత్తుతాయి**

**టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్**



**వరంగల్, అక్షిత బ్యూరో:** అర్హత గల జర్నలిస్టులందరికీ వరంగల్ తూర్పులో గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తూర్పు జర్నలిస్టులకు వెంటనే అందించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ అన్నారు.

గత తెరాస ప్రభుత్వంలో జర్నలిస్టులకు మోడల్ కాలనీ నిర్మిస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ తూర్పులో అప్పటి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చొరవతో దేశాయిపేటలో 200 మంది జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు. అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ,యూనియన్లు జిల్లా, రాష్ట్ర యంత్రాంగం అందరి సహకారంతో భూమి పూజ చేసి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి అప్పటి ప్రభుత్వ రాష్ట్ర స్థాయి అధికారి స్మిత సబర్వాల్ ప్రత్యేక జీవో తీసి జర్నలిస్టుల కోసం ఇండ్లు నిర్మాణం చేసేందుకు అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీచేసి స్థల పరిశీలనతో సహా ఇండ్ల నిర్మాణం వరకు పూర్తిచేసి నూతనంగా నిర్మించిన ఇండ్లలో జర్నలిస్టులకు కూడా గృహప్రవేశాలు చేయించి అధికారికంగా లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేసిన గత ప్రభుత్వం.

వీటితోపాటు ఇక్కడ ఇండ్లు నిర్మించక ముందు ఈ స్థలంలో దారిద్రరేఖకు దిగువనున్న వివిధ డివిజన్లకు చెందిన కొంతమంది పేదవర్గాలకు అప్పటి రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి బసవరాజ్ సారయ్య అప్పటి స్థానిక కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి నివేశన స్థల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంలో ఇండ్ల నిర్మాణానికి ముందే సదరు లబ్ధిదారులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయగా ఇండ్ల నిర్మాణ పూర్తయిన తర్వాత లబ్ధిదారుల్లో వీరిని కూడా కలుపుకొని న్యాయం చేస్తామని అప్పటి ప్రజాప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో నడుస్తుంది

ఈ సందర్భంలో మిగిలి ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల పంపిణీ పూర్తి చేయకుండా అప్పటి ఎమ్మెల్యే జిల్లా యంత్రాంగం తత్సారం చేయడంతో అప్పుడు ఉండే జర్నలిస్ట్ యూనియన్లకు స్థానికత, స్థానికేతరులకు ఓ వర్గానికి చెందిన జర్నలిస్టులకు అధిక సంఖ్యలో ఇండ్లు కేటాయించాలని కోరడంతో జర్నలిస్టులకు మధ్య విభేదాలు ఏర్పడి పూర్తిస్థాయిలో ఇండ్ల పంపిణీ వాయిదా పడింది. ఈ క్రమంలో 2023 ఎన్నికలు సమీపించాయి. అప్పటికే పంపిణీ మొదలైనప్పటికీ అధికారికంగా ఇండ్ల పంపిణీ ప్రారంభమైనప్పటికీ అప్పుడు ఉండే రాజకీయ కారణాలతో గతంలో తూర్పు ఎమ్మెల్యే గా ఉన్న నన్నపునేని నరేందర్ ను ఇండ్లు పంచనీయకుండా అధికారులతో ఒత్తిడి చేయించి ఇండ్లు ఎలా పంచుతారో చూస్తామని రీతిలో ఎన్నికల కోడ్ లో ఇండ్లు పంచొద్దని అధికారుల మీద ఒత్తిడి తీసుకొచ్చి ఇండ్ల పంపిణీ ఆపారు. కానీ అది వరకే అధికారికంగా ఇండ్ల పంపిణీ ప్రారంభించిన విషయం గత పాలకులు అధికారులు విస్మరించారు.

ఈ తరుణంలో తెలంగాణలో రెండు సంవత్సరాల క్రితం ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం పూర్తి చేసుకున్న వరంగల్ తూర్పు జర్నలిస్టుల ఇండ్లు, అలాగే దూప గుంటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు పంచకుండా ఆలస్యం చేయడం కారణంగా నిర్మించిన ఇండ్లలో ఉన్నటువంటి మంచినీటి పైపులైన్లు సెప్టిక్ ట్యాంకులు ఎలక్ట్రిసిటీ వైర్లు పూర్తిస్థాయిలో ధ్వంసం చేయబడ్డాయి. అలాగే తలుపులు దర్వాజాలు కిటికీలు నాసిరకంగా నిర్మించడమో, లేదా ఇండ్లు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారి వ్యభిచారం జూదం మందుబాబులకు అడ్డాలుగా మారినాయి. ఈ తరుణంలో జర్నలిస్టులు ప్రస్తుత శాసనసభ్యురాలు రాష్ట్రమంత్రి కొండా సురేఖను పలుమార్లు కలవడం జరిగింది.

జర్నలిస్టులకు గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కోసం జర్నలిస్టు సంఘాలు గతంలో 200 మందికి ఒకసారి, మరోసారి 180 మందికి కొంతమంది అర్హులను అనర్హులను జోడించి లిస్టులు ప్రిపేర్ చేసినారు. కానీ ఆ లిస్టులో వేరే ప్రాంతానికి చెందిన జర్నలిస్టులు ఇతర నియోజకవర్గాలకు సంబంధించిన వారు ఉండడంతో అందరినీ కలుపుకోకపోవడం వారి బంధువార్గానికే లిస్టులో పేర్లు జోడించడం వలన తూర్పు జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుండడంతో కొంత ఆలస్యం జరిగింది.

ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలతో జర్నలిస్టులు అసంతృప్తితో ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న గతంలో నిర్మించినటువంటి ఇండ్లను పంపిణీ చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేస్తుండడం పట్ల కొంతమంది జర్నలిస్టులకు సొంత ఇల్లు లేకపోవడంతో వారి కుటుంబంలో మరణించిన వారిని కిరాయిండ్లవారు రానీయకపోవడం వలన బయటనే దహన సంస్కారం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు రాష్ట్రమంత్రి కొండ సురేఖ వరంగల్ తూర్పు లో ఉన్న జర్నలిస్టులకు ఇండ్లు కేటాయించి పంపిణీ చేయాలని అక్రిడేషన్ తో సంబంధం లేకుండా, గత మూడు సంవత్సరాలుగా అక్రిడేషన్లు ఏ జర్నలిస్టులకు ఇవ్వలేదు పాతవారినే రెన్యువల్స్ చేయిస్తూ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం మీడియా అకాడమీ విఫలమైందనీ, జర్నలిస్టులుగా పని చేస్తున్న వారికి యూనియన్లతో సంబంధం లేకుండా పనిచేస్తున్న సంస్థ ఐడి ఆధారంగా లిస్టులు నిజాయితీగా జవాబు దారితనంగా ఉండేలా తూర్పు లోని జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా గత ప్రభుత్వం సదుద్దేశంతో నిర్మించిన జర్నలిస్టుల ఇండ్లు తూర్పు జర్నలిస్టులకు అందించి జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తూర్పులో పనిచేస్తున్న జర్నలిస్టులను కాదని ఇతర ప్రాంతాల జర్నలిస్టుల కేటాయిస్తే స్థల వివాదాలు స్థానిక వివాదాలు తలెత్తి తూర్పు లో ఉన్న జర్నలిస్టులు అసహనానికి గురవుతారని తూర్పు ప్రాంతంలో ఉండే జర్నలిస్టులు కాకుండా ఇతర ప్రాంతం వారికి కేటాయించకుండా క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలనలో తూర్పు జర్నలిస్టులను ఎంపిక చేసి డబుల్ బెడ్ రూములు పంపిణీ చేయాలని వరంగల్ తూర్పు జర్నలిస్టుల తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని డాక్టర్ పాలడుగుల సురేందర్ తెలియజేశారు.

## విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనభోజనాలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం చెరుకూరి మామిడి తోటలో వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఆట పాటలతో సరదాగా గడిపారు. పసందైన వంటకాలతో సహా పంక్తి భోజనాలు చేశారు. పెద్దలను రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా




సత్కరించారు. విశ్వబ్రాహ్మణ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు విశ్వనాధుల పాపాచారి అధ్యక్షుడు కన్నోజు సువర్ణ ప్రసాద్ సెక్రటరీ పమ్మి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు వజ్రాల కిరీటా చారి కన్నోజు గురు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## అర్చక సంఘం ఆధ్వర్యంలో వన భోజనం



**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** వనపర్తి జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి పట్టణలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాస వన భోజనాల కార్యక్రమంలో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతం, ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వనపర్తి జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు పి.వి లక్ష్మీకాంతాచార్యులు తెలిపారు. జిల్లాలోని అర్చక సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు

**తాడిపర్తిలో కొనుగోలు కేంద్రం**

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం తాడిపర్తి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.రైతుల ధాన్యాన్ని లారీలకు ఎత్తిన తర్వాత వారికి ఎలాంటి సంబంధం ఉండదని ఎలాంటి సమస్యలున్న నిర్వాహకులు అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు లోడే రఘు, లోకా రెడ్డి, శివన్న, పిట్టల రవికుమార్, ధీరమల్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేతిరాత మారితే నీ తల రాత మారుతుంది



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** చేతిరాత నిపుణులు యం డి అంజాద్ స్థానిక నర్మెట్టలో గల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, విద్యార్థులకు మంచి అందమైన చేతిరాత ఎలా సొంతం చేసుకోవాలో అనే అంశం మీద విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో చక్కటి దస్తూరికి వల్ల కలిగే లాభాలను విద్యార్థుల వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాలఇన్చార్జి హెచ్ఎం సత్యనారాయణ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, గఫూర్ , రఫిక్ ఇన్చార్జి హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## గురువులకు తప్పని టెట్ పరీక్ష...



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** టీచర్లకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది తెలంగాణలో ఇకపై సర్వీస్ టీచర్లు సైతం టెట్ క్వాలిఫై కావాల్సిందేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం శుక్రవారం జారీ చేయగ. దీంతో ఇకపై టీచర్లు సర్వీస్‌లో ఉండాలన్నా ప్రమోషన్లు పొందాలన్నా టెట్ క్వాలిఫై తప్పనిసరి అని ప్రభుత్వం స్పష్టం చేసింది.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు టెట్ నిబంధనలను తెలంగాణ విద్యా శాఖ సవరణ చేసింది. 2009 తర్వాత రాష్ట్రంలో నియమితులైన 30 వేల మంది టీచర్లకు ఈ నిబంధన వర్తించనుంది. రానున్న రెండేళ్లలో సర్వీసులో ఉన్న టీచర్లంతా టెట్ పాస్ కావాల్సిందేనన్నది.

మరోవైపు టెట్ నోటిఫికేషన్‌ను నవంబర్ 15వ తేదీ నుంచి దరఖాస్తులను అభ్యర్థుల నుండి స్వీకరిస్తున్నారు. నవంబర్ 29వ తేదీతో ఈ దరఖాస్తులు స్వీకరణ ముగియనుంది. నంగునూరు మండలంలో ప్రాథమిక పాఠశాలలో 89ఎగ్జిట్ టీచర్లు ఉండగా 83 మంది టెట్ క్వాలిఫైడ్ కావాల్సి ఉంది. జిల్లా ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ 92 మంది టీచర్లు ఉండగా 86 మంది టెట్ క్వాలిఫైడ్ కావాల్సింది. ఎగ్జిట్, స్కూల్ అసిస్టెంట్ మొత్తం కలిపి169మంది టెట్ క్వాలిఫైడ్ కావాల్సి ఉన్నరు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులంతా ఈ టెట్‌లో అర్హత సాధించాల్సిందే.

## శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి



**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** అనుమానాస్పద స్థితిలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పోలీస్ స్టేషన్ పరిధిలోపోలీస్ పరిధిలో ఓ వ్యక్తి మృతి చెంది కనిపించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఉదయం పెట్రోలింగ్ విధినిర్వహణలో ఉండగా 100కు కొందరు కాల్ చేసి కొత్వాల్ గూడ నియర్ ఈకో పార్కు ఆనంద కన్వెన్షన్ సమీపంలో ఓ గుర్తు తెలియని పురుషుడు మృతదేహం పడి ఉందని 100కు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృత్సంఘన యువకుని వయసు 30 నుంచి 35 సంవత్సరాలు ఉంటాయని మృతదేహం వెల్లకిలా పడి ఉందని శంషాబాద్ ఆర్జిఐఏ పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు మాట్లాడుతూ ఎవరైనా బాధతోనే అత్త చేసి ఉంటారా లేక చలి తీవ్రతతో పాటు ఆకలి బాధతో చనిపోయే ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తూ కేసు నమోసి మృతుని సంబంధిత ఎవరైనా ఉంటే శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు ఈ మేరకు మృతదేహాన్ని ఉస్మానియా మార్చురోకి తరలించి సంబంధికులు ఎవరైనా ఉంటే శంషాబాద్ ఆర్.జి అయ్యే పోలీస్ స్టేషన్ పరిధిని సంప్రదించాలని సూచించారు.

# రిజర్వేషన్ల సాధనలో ముఖ్యమంత్రి చిత్త శుద్ధి ఎంత?

**జయలలిత పీవీ తో సమన్వయం చేసినట్లు, రేవంత్ మోడీతో చేయగలడా**

**బీహార్ నుండి జూబ్లీహిల్స్ దాకా బీసీలు దెబ్బ కనిపించదా**

**100 మంది ఎంపీలున్న కాంగ్రెస్ పార్లమెంటులో ప్రైవేట్ బిల్లు పెట్టి బీజేపీ తో పోరాడదా**



**వరంగల్, అక్షిత బ్యూరో:** స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్ల సాధనకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రోడ్ మ్యాప్ ని స్పష్టం చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేసినారు. హరిత కాకతీయ హోటల్ లో బీసీ రిజర్వేషన్ల కి సంబంధించి ముఖ్యమంత్రి కి లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్ల కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు, సవరణ బిల్లు, జీవో లాంటి అన్ని ప్రయత్నాలు విఫలమైనందు వలన రిజర్వేషన్ల సాధనకి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను బలహీన వర్గాలకి తెలియజేయాలని డిమాండ్ చేసినారు. రిజర్వేషన్ల సాధనకు ఎదురవుతున్న అడ్డంకులను వాటిని అధిగమించటానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను, కేంద్ర ప్రభుత్వ సహకారానికి సంబంధించిన అన్ని అంశాలను ముఖ్యమంత్రికి లేఖ ద్వారా తెలియజేస్తున్నామన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేసినప్పుడే రిజర్వేషన్లు సాధించగలుగుతాం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల సాధనకి కేంద్రంతో సంప్రదింపులు ప్రారంభించాలని అభిప్రాయబడినారు. డిసెంబర్ 1 నుండి పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతున్నాయి కాబట్టి రిజర్వేషన్ల సాధనకి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి రిజర్వేషన్ల అంశాన్ని పార్లమెంట్ లో లేవనెత్తటంతో పాటు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లో రిజర్వేషన్లకు సంబంధించి ప్రైవేట్ బిల్లు కూడా పెట్టాలని డిమాండ్ చేసినారు. రిజర్వేషన్లతో పాటు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన అన్ని హామీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి అలాగే సంచార జాతుల కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి లేఖలో విజ్ఞప్తి చేసినారు. బీహార్ ఎన్నికలలో ఈబీసీ ఓట్లతో బిజెపి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీసీల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాయి కాబట్టి స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పనకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి రిజర్వేషన్లు సాధించాలని అభిప్రాయపడినారు. రిజర్వేషన్ల సాధనకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేయటం ద్వారా రిజర్వేషన్లు సాధించగలుగుతామని అభిప్రాయపడినారు. చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించకుండా స్థానిక సంస్థలలో బీసీలకి పార్టీ పరమైన రిజర్వేషన్లు ఇస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయటమంటే మరొకసారి బీసీలను మోసం చేసినట్లుగానే భావించాలని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు దారబోయిన సతీష్, బుట్టి శ్యామ్ యాదవ్, ఎదునూరి రాజమౌళి, సోమిడి అంజన్ రావు, చిన్నాల యశ్వంత్ యాదవ్, డాక్టర్ పాలడుగుల సురేందర్, డాక్టర్ రమేష్, ధర్మపురి రామారావు, డేనియల్, కుమార్ గాద్దే, విజయ్ కుమార్, కృష్ణ కుమార్ మల్లేశం అనిల్ వంగపండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఫిబ్రవరిలో టిఆర్ఎస్ ( డి )పార్టీ ప్రజా చైతన్య పాదయాత్ర

**టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలంగాణలో టిఆర్ఎస్ (డి) పార్టీ ప్రజా చైతన్య పాదయాత్రను ఫిబ్రవరి మొదటి వారం నుండి ప్రారంభిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణలో ఉద్యమకారుల సమస్యలు తెలుసుకోవడానికి అమరులైన 1300 మంది కుటుంబాలను నేరుగా కలుసుకొని ఆ కుటుంబ కష్టనష్టాలను తెలుసుకోవడానికి నష్టపోయిన తెలంగాణ రైతాంగం యొక్క బాధలను తెలుసుకోవడానికి సంక్షేమము లేక బాధపడుతున్న మహిళలను నేరుగా కలుసుకుంటూ పెన్షన్ సరిగా అందక బాధపడుతున్న వృద్ధులను వికలాంగులను వితంతువులను కలుస్తూ సామాజిక తెలంగాణ ముఖ్య ఉద్దేశంగా బహుజనవాదాన్ని బలపరిచే విధంగా టిఆర్ఎస్ (డి) ప్రజా చైతన్య పాదయాత్ర ముందుకు కొనసాగుతుందని టిఆర్ఎస్ ( డి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.అదే విధంగా మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ తెలంగాణ 31 జిల్లాల నుండి తన కేడర్ను మొత్తం సమీకరించుకొని పోరాటం చేశాయి. పెద్దగా అనుకున్నంత ఫలితాలు సాధించలేకపోయాయి. నాలుగు లక్షల ఓటర్లు ఉంటే కేవలం రెండు లక్షల ఓటర్లు మాత్రమే బయటకు వచ్చి ఓటు వేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు స్వచ్ఛందంగా బయటకు రాని పరిస్థితుల్లో ఎలక్షన్స్ జరుగుతుండడం మంచి పరిణామం కాదు. తెలంగాణలో వర్గ విభేదాలతో బిజెపి ఎప్పటికీ అధికారంలోకి రాలేదు. ఇప్పటికీ సంక్షేమాన్ని అభివృద్ధిని ముందుకు తీసుకుపోలేక వర్గ విభేదాలతో కాంగ్రెస్ వచ్చే 2029 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు.బిఆర్ ఎస్ కుటుంబ తగాదాలతో అవినీతితో కొట్టుమిట్టాడుతుంది. కేసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత బయటకు వచ్చి కుటుంబ సభ్యులతో పాటు బిఆర్ఎస్ అవినీతిపై పోరాటం చేస్తుండడంతో తెలంగాణలో టిఆర్ఎస్ (డి) ప్రత్యామ్నాయ పార్టీగా ఎదుగుతూ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కుమ్మరి బాలరాజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూనేమ్ సీతక్క వర్షా కృష్ణ రావుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా ఫిర్యాదులకు పరిష్కారం

**పోలీస్ ప్రజావాణికి 10 ఫిర్యాదులు**

**ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీస్ ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 10 ఫిర్యాదులు రావడంతో వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క సీఐ, ఎస్ఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య పరిస్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



తెలియజేశారు. ప్రజా సమస్యలుపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

**అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో**

# ఘనంగా నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ విజయంతో గెలిచిన నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం నాడు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. నవీన్ యాదవ్ 42 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు కేక్ కట్ చేయడం జరిగింది. యాదవులు ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ సంబరాల జరుపుకున్నారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యాదవ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించడం జరిగిన రోజు నుండి రాష్ట్రంలోని యాదవులంతా నవీన్ యాదవ్ గెలుపుని కోరుకున్నారని దానికి తగ్గట్లుగా జూబ్లీహిల్స్ లో రాజకీయాలు వర్గాల కతీతంగా



ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని ఉప ఎన్నికల ఫలితాలు వెలువడగానే రాష్ట్రమంతటా సంబరాలు జరుపుకోవడం జరిగిందని, జూబ్లీహిల్స్ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో యాదవుల సమస్యల ను శాసనసభలో ప్రస్తావించడానికి గాను తప్పకుండా రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రివర్గంలో అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరెన్నో పుట్టినరోజులు నవీన్ యాదవ్ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ మహిళా ప్రధాన కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి జోనబోయిన పాపయ్య తోడేటి లింగరాజు సత్తి వెంకన్న వాక దాని కోటేశ్వరరావు పొదిల భూపతి యాదవ్ బట్ట కోటేశ్వరరావు దొంతబోయిన రాంబాబు దొంత బోయిన ఉపేందర్ కన్నెబోయిన రవి యాదవ్ వడకళ్ల ప్రవీణ్ పాటిబండ్ల ప్రసాద్ భూక్యా నాగేంద్రబాబు నాగరాజు బత్తుల వీరబాబు కోడి కిరణ్ గుగులోతు రవి ఉబ్బని నాగార్జున మరియు తదితర యాదవులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్

**జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్**

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 28 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించి పోలీసు సేవలు అందజేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని, ప్రజల యొక్క



ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తున్నదని, ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**జిల్లా అధ్యక్షులుగా నూనావత్ కిషన్, కార్యదర్శిగా షేక్ జానీ**





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో తెల్దార్ పల్లి మామిడి తోటలో 5 వ కార్తీక మాస వన సమారాధన మహోత్సవం నిర్వహించారు. అనంతరం సంఘం గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్ వేంపటి వెంకటేశ్వర్లు సంఘం గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 2025-27 నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులుగా నూనావత్ కిషన్, కార్యదర్శిగా షేక్ జానీ ఉపాధ్యక్షులు గా షేక్ పాషా, కత్రం శేషగిరి కోశాధికారి గా ఆకుల సైదుల కోశాధికారి (1) రామ్మూర్తి.జాయింట్ సెక్రటరీ ఎన్ నర్సిరావు. జాయింట్ సెక్రటరీ (2) ఎం హనుమంతరావు.ఈసీ మెంబెర్స్ గా వి శ్రీను డి దిలీప్ ఏ.శ్రీకాంత్ వెంకటేష్ కే రమేష్ అంజి ఫయాజ్ ఖాన్ అలీమ్ లను ఎన్నుకున్నారు.

## పటిష్ట వంతంగా ఈవీఎంల భద్రత

**కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**అదనపు కలెక్టర్ బిఎస్ లత**




**జగిత్యాల, అక్షిత ప్రతినిధి:** ధరూర్ క్యాంప్ లో గల ఈవీఎంలను భద్రపరిచిన గోదామును సోమవారం తనిఖీ చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్. ప్రతినెల ఈవీఎం ల తనిఖీ లో భాగంగా గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు

### గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కవి సమ్మేళనం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. 4 వ రోజు కవి సమ్మేళనం తో పాటు డాక్టర్ బాబు రత్నాకర్ యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో కవులు ఎలగందుల దేవయ్య షేక్ షఫీ వి పురుషోత్తం విజయరాజు రాజా ప్రతాప్ లెనిన్ శ్రీనివాస్ నామ పురుషోత్తం రాచమల్లు ఉపేందర్ మనోరమ లు కవి సమ్మేళనంతో అల్లరించారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు సెక్రటరీ ఇమామ్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ ఎస్ లలిత కుమారి సుమలత విజయ కుమారి నాగలక్ష్మి రవిబాబు భూక్యా బాబు సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

### మాజీ ఎంపీ నామ ప్రగాఢ సంతాపం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన అనేక మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మక్కా యాత్ర ముగించుకొని మదీనా వెళ్తున్న సమయం లో వారు ప్రయాణిస్తున్నా బస్సు డిజిల్ ట్యాంకర్ ను ఢీకొని భారతీయ యత్రికులు సజీవ దహనమైన ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల కు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించే విధంగా సౌదీ అధికారులతో మరియు భారత్ రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి బాధిత కుటుంబాలకు సహాయం అందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే విద్యార్థుల బాధ్యత



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీలోని జిజ్ఞాస హైస్కూల్లో సబ్జెక్ట్ ల ఎక్స్పోను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి ట్రాఫిక్ సిఐ మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టుల పైన ప్రాజెక్టులను తయారు చేయడం వలన వారిలో ఉన్న ప్రతిభను పెంపొందిస్తుందని , మొబైల్స్ వాడడం వలన విద్యార్థులలో జ్ఞాపకశక్తి తగ్గుతుందని, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, పోటీ ప్రపంచంలో విద్య పట్ల ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని తెలియజేయడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కరుణాకర్, సెయింట్ మేరీస్ విద్యాన్ హై స్కూల్ ప్రజ్ఞాపూర్ కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, మాజీ కౌన్సిలర్ మెట్టయ్య , తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ డే లక్ష్యం

### జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ డి. జానకి తెలియజేశారు. జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 21 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావడం, వారి సమస్యలు సమర్థవంతంగా పరిష్కారం అవ్వడం పోలీసు శాఖ ముఖ్య బాధ్యత అని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది దగ్గరకు వచ్చే ఫిర్యాదుదారులను మర్యాదపూర్వకంగా స్వాగతించి, వారి వినతులను పూర్తిగా విని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టప్రకారం న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.


గ్రీవెన్స్ డేకు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ లో నమోదు చేసి, పరిష్కారం అయ్యే వరకు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. గ్రీవెన్స్ డే వేదికగా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల వాటి పరిష్కారం వేగవంతమవుతుందని ఎస్పీ జానకి వెల్లడించారు.

## సింగరేణి జెవిఆర్ ఓసి లో మిషన్ హెల్తీ ప్రాచీన యోగ దినచర్య కార్యక్రమం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** సత్తుపల్లి సింగరేణి జెవిఆర్ ఓసి- 2 లో సోమవారం నాడు సింగరేణి సి ఎం డి బలరాం మార్గ నిర్దేశంతి మరియు సత్తుపల్లి జిఎం చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు విశ్రాంత భవనం నందు మిషన్ హెల్తి ప్రాచీన యోగ దినచర్య కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థలో రక్షణ ఉత్పత్తి ఉత్పాదకత బాగుంటుందని దీనిలో భాగంగా ప్రాచీన యోగా దినచర్యను ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగ ట్రైనర్ షణ్ముఖ శివచంద్ర ఉద్యోగులకు ఆరోగ్యం మరియు పురాతన యోగ జీవనశైలి పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా జిఎం చింతల శ్రీనివాసరావు, జి.వి.ఆర్ ఓసి- 2 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ సునీల్ వర్మ, హెచ్ ఓ డి జేవి ఆర్ ఓసి హెచ్ పి కే.సోమశేఖర్, జెవీఆర్ఓసి కిష్టారం ఓసి ప్రాజెక్టు ఇంజనీర్లు డి. శ్రీనివాసరావు జి. వెంకటేశ్వర్ రావు, యోగ ట్రైనర్ షణ్ముఖ శివచంద్ర, జెవిఆర్ ఓసి ఎస్ ఓ ఎం బి.రాజేశ్వరరావు కిష్టారం ఎస్ ఓ ఎం బి రామకృష్ణ, వెల్ఫేర్ ఆఫీసర్లు ధార కావ్య, కే. శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి నాయకులు నాగ ప్రకాష్ ,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ మరియు ఇతర డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మున్సిపల్ పరిధిలో విషాద ఛాయలు



**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** కట్టుకున్న భార్య కావాలా పిల్లలకు జన్మనిస్తుంది అంటే ఎవరికైనా పట్టజాలను సంతోషంగా ఉంటుంది. కానీ శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో సంతోషాలు వెల్లి వేయాల్సిన ఇంట్లో విషాద ఛాయలు అల్ముకున్నాయి. ఒకరు కాదు రెండు కాదు తల్లి కడుపులో ఉన్న కవల పిల్లలు సైతం నలుగురు చనిపోవడం తీర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే సముద్రాల లేఅవుట్ బెంగళూరు ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం నగరానికి వలస వచ్చి శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జీవనం కొనసాగిస్తుంది. గత సంవత్సరం నర కాలం నుంచి ముత్యాల విజయ్(45) అతని భార్య శ్రావ్య (40) తో కలిసి ఉంటున్నారు. విజయ్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. సామా ఇంక్యూలో నివాసం ఉంటున్న శ్రావ్య ఎనిమిది నెలల నిండు గర్భవతి. హమ్ ఆరోగ్య పరిస్థితి రీత్యా నిత్యం తన భర్త ఆసుపత్రికి చూపిస్తున్నాడు. నెలలు సమీపిస్తున్న కొద్ది శ్రావ్య కడుపులో నొప్పి రావడంతో రాజేంద్రనగర్ అత్తాపూర్ లోని బట్టర్ ఫ్లై హాస్పటల్లో చూపించగా శ్రావ్య కడుపులోని ఇద్దరు కవల పిల్లలు చనిపోయినట్లు వైద్యులు పేర్కొన్నారు. దీంతో ఆందోళన గురైన శ్రావ్య తన తల్లికి విషయాన్ని చెప్పి తన అన్నదమ్ములను రావాలని కోరింది. అందరూ కలిసి శ్రావణి సరోజినీ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన సరోజినీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శ్రావ్య తన కడుపులోని ఇద్దరు కవల పిల్లలు చనిపోయారని నిర్ధారించి పేర్కొన్నారు. ఆస్పత్రి వద్ద ఈ నాటకీయ పరిణామంలో వాస్తవాలు తెలుసుకున్న శ్రావ్య భర్త ఎవరికి చెప్పకుండా ఆసుపత్రి నుంచి ఇంటికి తరలి వెళ్లాడు. తన జీవితంలో జరిగిన ఈ సంఘటనను భరించుకోలేని శ్రావ్య భర్త తన బెడ్ రూమ్లోని సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.